50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL. 18. ఏడ్ప్రతి 50 పైసలు శుక్రవారం 11-7-1980

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 648
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, కాలిక్యులేటర్లు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములను కాపీలు తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 28

B. A./B. Com
(Direct Final)
S. S. C. పాసయినవారు, Inter పాసయినవారు B. A./B. Com (Final) కు అర్హులు. ఏ విద్యార్థిలైనవారు Andhra University B.A/B.Com లకు అప్లై కావచ్చు Postal Tuition కలదు. వివరము లకు మీ అడ్రసుకలిగిన ఒక కవరుకు 30 పై. స్టాంపులంటించి పంపండి.
RAJU TUTORIALS
H. O. Near V. R. College
B. O. Opp. Fish Market,
Nellore - Phone : 1843

# చెన్నారెడ్డి పోతాడా? పోతే ఎవరు వస్తారు?

సంజయగాంధీ మరణంతో అసమ్మతి వర్గం వారి కార్యకలాపాలు ఆగిపోతా యనుకున్నాము; ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అదృష్టవంతుడనుకున్నాము. కాని ద్విగుణీకృతోత్సాహంగా ప్రారంభమై రాష్ట్ర రాజకీయాలలో గందరగోళాన్ని, అస్థిరవాతావరణాన్ని కల్గిస్తున్న చెన్నారెడ్డి వ్యతిరేకుల కార్యకలాపాలు చూచినతర్వాత పైవూహాగానాలు వ్యర్థమైనవనిపిస్తున్నది.

చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుంటారా పూరతారా అనే సందిగ్ధస్థితి కల్పించ గలిగారంటే. అకస్మాత్తుగా అసంతృప్తి వర్గంవారికి లభించిన ప్రోత్సాహమేమిటి అనే సందేహం కలుగుతుంది. ఇంతకు

**మా రాజకీయ పరిశీలకుడు**

పూర్వం అసంతృప్తివర్గంగా వ్యవహరిస్తుండినవారు పత్రికాప్రకటనలు, ఢిల్లీ రాకపోకల ఆర్భాటం తప్పితే దూవం తెంచలేకపోయారు. ఇప్పుడు చెన్నారెడ్డి వ్యతిరేకోద్యమానికి ఇంతటి వూపు వచ్చిందంటే కొత్త శక్తుల కలయికే కారణమనేది నిస్సందేహమైన విషయం.

ఇంతవరకు నలుగురైదుగురు అసమ్మతి వాదులు బుర్రకథ దళంగా నిత్యం

—కొరవ 7 వ పేజీలో

# ఢిల్లీ రైలెక్కిన నెల్లూరీయులు ముగ్గురేనా?

సంజయ్‌గాంధీ సమాధి మీద పుష్ప గుచ్ఛాలుంచి, ఇందిరాగాంధీని ఓదార్చ డానికి ఢిల్లీకి జతజేరిన శాసనసభ్యుల్లో నెల్లూరీయులు ఇద్దరేనని వార్త. వాళ్ళు వి. వి. శేషారెడ్డి, వల్లూరు ప్రకాశరావు గారలు. కలికి యానాదిరెడ్డిగారు నిన్న (10 తేది) వాయుమార్గాన ఢిల్లీ చేరుతా నన్నారట; జహూరా పోయినప్పుడు నన్ను. ఆయనతో కలసి మొత్తం ముగ్గురవుతారు. డాక్టర్ సి. సుందరరామరెడ్డి హైదరాబాదు కైతే పోయారుకాని, ఢిల్లీకి ఎక్కుతారనే నమ్మకం లేదన్నారు.

ఎందువల్ల ఈ పరిస్థితి? జనార్దనరెడ్డి అనుయాయులుగా ఎనిమిదిమంది శాసన సభ్యులు, ఇద్దరు ఎం. ఎల్. సి. లు వున్నారు. పదిమందిలో ముగ్గురుమాత్రమే పోయారంటే కారణమేమిటి? చెన్నారెడ్డి పోతున్నాడనే భరోసా కాదనుకా? జనార్దనరెడ్డి ఆదేశించలేదా? ఆదేమీకాదు. జనార్దనరెడ్డిగారు 7 తేదీనే హైదరాబాదు చేరవలసిందిగా హుకుం జారీచేసినట్లున్నారు; కాని ఎవ్వరూ పోయినట్లులేదు. ఇదివరలో కాకిచేత కబురంపితే ఆ క్షణానికాక్షణం కదలిపోయేవారు, ఈసారి పోలేదంటే విస్మయం కలుగుతున్నది. దీనికి రాజకీయ ప్రాధాన్యత ఏమైనా వుందా? మేము

**దీని భావమేమి?**

—కొరవ 7 వ పేజీలో

నెల్లూరు జిల్లా సినిమా ప్రేక్షక, ప్రదర్శక మహాశయులకు వందనపూర్వకముగ

## టి. వి. యస్. పిక్చర్స్, నెల్లూరు

సమర్పించు చిత్రములు

నెల్లూరు సుందర్ డీలక్స్ థియేటరులో విజయవంతముగ ప్రదర్శింపబడుతున్న రంగులచిత్రం

శ్రీకాంత్ పిక్చర్స్‌వారి

**చేసినబాసలు** ఈస్ట్‌మన్‌కలర్

శోభన్‌బాబు, జయప్రద, సత్యనారాయణ, మురళీమోహన్, మాధవి, జయమాలిని వగైరా
దర్శకత్వం : కె. యస్. ఆర్. దాస్. సంగీతం : సత్యం.

-రాబోవు చిత్రములు-

సురేష్ సైన్ ఆర్ట్సువారి తొలిసారిగా జపాన్, హాంకాంగ్, సింగపూర్ లలో సాహసోపేతముగ తీసిన తెలుగు చిత్రం

**రాముడు-పరశురాముడు** ఈస్ట్‌మన్‌కలర్

శోభన్‌బాబు, లత, రతి, గిరిబాబు, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు జ్యోతిలక్ష్మి వగైరా
దర్శకత్వం : యం. యస్. గోపీనాథ్, సంగీతం : సత్యం.

కంభు ఆర్ట్స్ పిక్చర్స్‌వారి

**బంగారుబావ** ఈస్ట్‌మన్‌కలర్

కృష్ణ, శ్రీదేవి, సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, శ్రీధర్, నాగభూషణం, వగైరా
దర్శకత్వం : కట్టా సుబ్బారావు, సంగీతం : సత్యం.

లక్ష్మి ఫిలింస్ కంబైన్సువారి

**శ్రీవారి ముచ్చట్లు** ఈస్ట్‌మన్‌కలర్

నాగేశ్వరరావు, జయప్రద, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య వగైరా
దర్శకత్వం : దాసరి నారాయణరావు. సంగీతం : చక్రవర్తి.

టి. వెంకటసుబ్బయ్య, బి. ఏ.
(ఆడిటరు)
టి. వి. యస్. పిక్చర్స్
పొగతోట - నెల్లూరు-1 ఫోన్ : 516
ద్వారక, మూలాపేట,
నెల్లూరు - 3 ఫోన్ : 1777

ఇద్దరు దేవుళ్ల తెప్ప తిరునాళ్ల జరిగే నెల్లూరు మూలస్థానేశ్వర స్వామి పుష్కరిణి దుర్గంధ భూయిష్ఠమైన మురికికూపంగా మారింది

# ఏనాటిదో ఈ కోనేరు- ఈనాటికిదొక సవాలు!

ఒక మిత్రుడి పెళ్ళికోసం మొన్నొక రోజు ఉదయాన్నే మూలపేట వేణుగోపాలస్వామి దేవాలయానికి పోవలసి వచ్చింది. దేవాలయం సత్రంలోనే 'అల్పా' హారవిందు. కాసిన్ని కాఫీనీళ్ళు గొంతులో పోసుకొని సత్రం బయటకు వచ్చి నిలబడ్డాను. ఎక్కడినుంచో ఒక విధమైన దుర్వాసన గాలితోపాటు తెరలు తెరలుగా వస్తున్నట్లుంది. దేవాలయంలో, అందునా నిత్యకళ్యాణం పచ్చతోరణంగా పెళ్ళిళ్ళతో సందడిగా వుండే వేణుగోపాలస్వామి గుడిలో ఈ పాడువాసన ఏమిటో నాకు మొదట అర్థంకాలేదు. అదేదోచూద్దామని నాలుగడుగులు వేశాను. దేవాలయం ప్రహరీని దాటి కాలుపెట్టానో లేదో, అంతవరకు తెరలు తెరలుగా వస్తున్న మురుగు కంపు ఒక్కసారిగా నామీద ముట్టడి చేసింది. ముక్కుపుటాలు పగిలిపోయినట్లనిపించింది. ఇంకొక అడుగు ముందుకు వేశాను. కడుపులో చేయిపెట్టి దేవినట్లు, డోకు రాబోయింది. తమాయించుకొని వెనుదిరిగి వచ్చేశాను.

అంత జుగుప్సాకరంగా అక్కడ నాకు కన్పించింది మునిసిపాలిటీ చెత్తదిబ్బలు కాదు; పగిలిన డ్రైనేజ్ పైపులూకాదు; పురపాలకసంఘం పాయిఖానాకూడాకాదు. అక్కడ వున్నది - ఒక కోనేరు. వేణుగోపాలుడు, మూలస్థానేశ్వరుడు సతీసమేతంగా తెప్ప షికార్లుచేసే అతి పవిత్రమైన పుష్కరిణి.

## దిక్కా - మొక్కా?

ఈ కోనేటిని ఎప్పుడు త్రవ్వారో, ఎవరు త్రవ్వించారో, తెలుసుకోడానికి చారిత్రమూలకమైన ఆధారాలేవీ లేవు. మూలస్థానేశ్వరుడ్ని నెల్లూరులో నెలకొల్పిన పుణ్యచరితులే ఈ కోనేటినీ నిర్మించి వుంటారు. ఇన్ని వందల సంవత్సరాల నుంచి పవిత్రంగా, పరిశుభ్రంగా వుంటూవచ్చిన ఆ కోనేరు ఇప్పుడు ఎంత ఛిద్రంగా, ఎంత ఛండాలంగా, ఎంత రోతగా, ఎంత రొచ్చుగా వుందో చెప్పడానికి వీలుకాదు.

1870 ప్రాంతాలలో మూలపేట వేణుగోపాలస్వామి దేవాలయ నిర్మాత కంటాబత్తిన పాపిరెడ్డి ఈ కోనేటిని మరమ్మత్తు చేయించాడట. అప్పుడే రాతి మెట్లు, చెరువులో నుంచి కొత్తనీరు రావడానికి, పాతనీరు పోవడానికి తూములు వగైరాలు పకడ్బందీగా కట్టించారట. అప్పట్లో థర్మల్ స్టేషన్ టూరీద, తుపాకా కాంట్రాక్టర్లు లేరుకాబట్టి ఆ కట్టడాలు వంద సంవత్సరాలకు పైగా చెక్కుచెదరకుండా నిలిచివున్నాయి.

అయితే మరీఆలనాపాలనా లేకుండా, నిర్లక్ష్యంగా వదలివేసి నందువల్లనేమో, ఇప్పుడా రాతికట్టడం శిథిలమైపోతున్నది. చెరువులోనుంచి నీరుతెచ్చేతూము కొంతకు

—కొరవ 11వ పేజీలో

# నల్లకోటు వద్దంటున్నారు న్యాయవాదులు?

నె. జి. ప్రజాస్వామ్య న్యాయవాదుల సదస్సు ఇటీవల టౌనుహాల్లో జరిగింది. ఈ సదస్సుజరిగి నెలదాటింది. అయినా ఇంతకాలం ఆసభావిశేషాలు ముద్రించలేకపోయాము. న్యాయవాదులకంటూ ఒక ప్రత్యేకసభ జరగడం చాలాఅరుదు కాబట్టి ఇంత ఆలస్యమైనా, ఆ వివరాలు యిస్తున్నాము.

సదస్సుకు అఖిలభారత ప్రజాస్వామ్య న్యాయవాదుల రాష్ట్రసమితి అధ్యక్షులు శ్రీ సి. పద్మనాభరెడ్డి అధ్యక్షించారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 'పోస్టుగ్రాడ్యుయేట్ స్టడీస్ ఇన్ లా' అధిపతి ప్రొఫెసర్ పి. కోటీశ్వరరావు సదస్సు ప్రారంభించారు. వక్తలందరూ హైదరాబాదు న్యాయవాదులే.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కులకు దగ్గరి చుట్టరికం వుంది. అయితే వాటిని అమలుపరచడంలోనే ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతున్నది. పేదలు తమ ప్రాథమికహక్కులను పరిరక్షించుకొనేందుకు వారికి న్యాయసహాయం అవసరం. అట్లా, పేదలకు న్యాయసహాయం అందించే ఒకసమర్థవంతమైన వ్యవస్థను రూపొందించాలి. న్యాయవ్యవస్థలో ప్రభుత్వం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో జోక్యం కల్పించుకొంటున్నది. ఈ జోక్యాన్ని నివారించి న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాలి అన్నారు వక్తలందరు. శ్రీ కె. బి. కన్నభిరామన్, సి. వెంకటేశ్వర్లు, గూడవల్లి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

ఉపన్యాసాలకన్న తీర్మానాలు హాటుగా వున్నాయి. అందులో మొదటిది, ముఖ్యమైనది, నల్లకోటుల తొలగింపు, ఎప్పుడో

## సభలు సమావేశాలు

బ్రిటిషు హయాంలో అమలుపెట్టిన కోర్టు దుస్తులివి. వాటిని తొలగించి మన వాతావరణ పరిస్థితులకనుగుణమైన గుడ్డలు నిర్దేశించాలని సదస్సు హైకోర్టునుకోరింది.

కోర్టులలో తెలుగును ప్రవేశపెట్టాలి, క్రిమినల్ కేసులలో న్యాయమూర్తి తీర్పు ఉ॥ 11 గంటలకే ఇవ్వాలని, పంచాయితీ ఆఫీసర్లు, ఎ. పి. టి. వొ., డి. సి. టి.వొ. వంటి ఉద్యోగాలు లా డిగ్రీ వున్నవారికే ఇవ్వాలని, సివిల్ కేసులలో కోర్టు ఫీజు తగ్గించాలని, సదస్సు తీర్మానాలు చేసింది.

—కొరవ 10వ పేజీలో





మరియు ఇతర పోషక పదార్థములను కూడా అందిస్తుంది

నక్షత్రము మార్కు సూపర్ ఫాస్ఫేట్, వేరుశెనగ, మరియు పప్పు దినుసులు (మినుము, కంది, పెసర) నీటి ఎద్దడిని ఎదుర్కొనే శక్తినిచ్చును. ఇది భూమి నందు, నత్రజనిని ఎక్కువగా ఇనుమడింప చేయుటకు దోహదిస్తుంది. ఈ విధముగా భూసారమును కాపాడుతుంది.

ఈ విధముగా అధిక ఫలసాయానికి సాధ్యమైన పంటలకు సహకరిస్తుంది.

వరివంటి నీటిపారుదల పంటలకు కూడా ఆదర్శమైనది.

నక్షత్రము మార్కు సూపర్ ఫాస్ఫేట్ వేర్లు దృఢముగా అభివృద్ధి చెందుటకు, మొక్కలు బలిష్ఠముగా పెరుగుటకు పంటలు సక్రమముగా పెరిగి అధిక ఫలసాయము నిచ్చుటకు, నిండైన పరిగింజల ఫలితములకు దోహదిస్తుంది.

అధికనాణ్యతకు గుర్తు

ఎన్-పి-కె కాంప్లెక్సు ఎరువులను, చాలకాలముగా ఉపయోగించుట మూలాన ఏర్పడే పోషక పదార్థముల లోపములను, స్టార్ బ్రాండ్ సూపర్ ఫాస్ఫేట్ సవరిస్తుంది.

షా వాలెస్ డీలర్లవద్ద లభిస్తుంది.

Grant. SW. 55 Tel

# భవన నిర్మాతలు ఎన్నుకునేది



## చార్మినార్

అస్‌బెస్టాస్ సిమెంట్

డోరియా రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- ఆదా అయినవి

హైదరాబాద్ అస్‌బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు అస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

దేవిశెట్టి నమ్మలవార్ శెట్టి (నెల్లూరు జిల్లా)
ఎ. వెంకటేశ్వరులు అండ్ సన్స్ (నెల్లూరు)
రావు అండ్ కుమార్ (నెల్లూరు)
నక్షత్రాద్రి ఏజన్సీస్ (నెల్లూరు)
ఎమ్. రామకృష్ణ రెడ్డి (నెల్లూరు జిల్లా)
టంగుటూరు గురవయ్య అండ్ కంపెని (నెల్లూరు జిల్లా)
లక్ష్మీ ఐరన్ కంపెని (నెల్లూరు)
పక్కిచెర్ల పీరయ్య (నెల్లూరు)
రహీమ్ టింబర్ డిపో (నెల్లూరు జిల్లా)

# అగ్రనటులు లేకుంటే చిత్రం విజయవంతం కాదా?

"చిత్ర నిర్మాణంలో స్టార్‌డమ్ చాలా అవసరం. అది లేకుంటే వ్యాపారానికి గ్యారంటీ లేదు". ఇది మా మాట కాదు. తెలుగు పరిశ్రమలో వ్రేళ్ళమీద లెక్కించ దగిన పెద్ద నటులలో ఒకరైన కృష్ణ అభిప్రాయం ఇది. మైసూరులో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన ఈమాట అన్నారట.

ఏ ఉద్దేశంతో, ఏ ఆధారంతో కృష్ణ ఈమాట చెప్పారో మాకు తెలియదు. గాని, స్టార్‌డమ్ లేకుంటే చిత్రం విజయవంతం కాదన్న నమ్మకం మాత్రం పట్టిభ్రమ. తన వాదాన్ని బలపరచుకునేందుకు కృష్ణ, హిందీ చిత్రసీమను ఎత్తి చూపించారట. కాని హిందీ పరిశ్రమ సంగతి ఎటుపోయినా, తెలుగు చిత్రాల విజయానికి స్టార్‌డమ్ తప్పనిసరి అనడం తొందరపాటే.

దశాబ్దం క్రిందట ఈ అభిప్రాయమే పరిశ్రమలో వుండేది. కొత్తనటులతో చిత్రనిర్మాణం తలపెట్టడానికే, నిర్మాతలు భయపడేవారు అప్పట్లో. ఇప్పుడా విశ్వాసాలకు కాలం చెల్లిపోయింది. ఎప్పుడూ మద్రాసుముఖంకూడా చూసిఎరుగని కొత్త వారితోనే చిత్రాలునిర్మించి, విజయం సాధిస్తున్నారు ఇప్పటి దర్శకనిర్మాతలు. నటశేఖరుడు, నటచక్రవర్తి, నటవీరవగైరా బిరుదాంకితులైన కొమ్ములుతిరిగిన పెద్ద నటులతో ఎన్నిచిత్రాలు తీస్తున్నారో, అంతకంటే ఎక్కువగానే కొత్తవారితో, లేదా చిన్నచిన్న నటులతో చిత్రాలు నిర్మిస్తున్నారిప్పుడు. వారిచిత్రాలెంత విజయం సాధిస్తున్నాయో, వీరిచిత్రాలూ అన్నే బాక్సాఫీసుకు బ్రద్దలు గొడుతున్నాయి. వచ్చిన రైజులోనే పెట్టెలు తిరిగిపోతున్న చిత్రాలలోవారివీవీరివీ కూడావుంటున్నాయి.

రామారావో, నాగేశ్వరరావో కన్పిస్తే చాలునని జనం థియేటర్ మీదకు ఎగబడే రోజులు పోయాయి. నటులు ఎవరైనా పాటలు, కథ, దర్శకత్వం వగైరాలన్నీ కుదురుగా వుంటేనే తప్ప ప్రేక్షకులు పట్టించుకోవడంలేదు. ఎంత భారీగా ఖర్చుపెట్టి ఎంత భారీనటులను పెట్టి చిత్రం తీసినా, అది అసహజంగా వుంటే నిర్దాక్షిణ్యంగా అవతలకు నెట్టేస్తున్నారు; ఎంత చిన్న బడ్జెట్ చిత్రమైనా, ఎంత చిరునటులైనా అన్నీ బాగావుంటే ఆప్యాయంగా ఆదరిస్తున్నారు. శంకరాభరణంలో ఏ గొప్పనటులు, ఎంతటి స్టార్‌డమ్ వున్నదని, ఆ చిత్రం అంతటి రికార్డు సృష్టించింది?

నటులేకాదు, దర్శకుడి విషయంలో కూడా 'పేరుగొప్ప, ఊరుదిబ్బ' సామెతలా వుంటే చిత్రాలు నిలబడడంలేదు. బాపు, దాసరి వంటి పెద్ద దర్శకులు తీసిన అన్ని చిత్రాలూ ప్రేక్షకాదరణ పొందలేకపోతున్నాయికదా!

ఇదీ పరిస్థితి. పరిస్థితి ఇంత స్పష్టంగా వున్నప్పటికీ కృష్ణకు ఎందుకు అర్థం కాలేదో, ఆయనలోని 'స్టార్‌డమ్' పిచ్చి ఇంకా ఎందుకు తొలగిపోలేదో మనకర్థంకాదు. ఆయన చెప్పిన హిందీ సీమలోకూడా ఈ పరిస్థితేవుంది. బాబీ, దో టీ సే లాక్ వంటి చిత్రాల విజయం షాలిమార్, రెడ్‌రోజ్, బర్నింగ్ ట్రైన్ వంటి భారీచిత్రాల అపజయమే అందుకు నిదర్శనం. పెద్దనటులు, లేదా దర్శకులు వుంటేనే చిత్రం విజయవంతం అవుతుందన్న మూఢనమ్మకం మనవాళ్ళలో ఇంకా ఎప్పటికి పోతుందో?

### శుభోదయం

'శంకరాభరణం' దర్శకుడు కె. విశ్వనాథ్ 'శుభోదయం' పేరిట ఇంకొక కొత్తచిత్రం ప్రారంభించారు. సి. హెచ్. నరసింహారావు నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగు ఇటీవల హైదరాబాదులో ప్రారంభమైంది. చంద్రమోహన్, కొత్తనటి సులక్షణ, మనోరమ, చారుహాసన్ తదితరులు ఈచిత్రంలోని నటులు. కె.వి. మహదేవన్ సంగీతం సమకూరుస్తున్నారు.

### సినిమా

### సంజయ్ చిత్రం

విమాన విన్యాసాలుచేస్తూ మరణించిన ప్రధాని పుత్రుడు సంజయ్‌గాంధీ ఆశయాలతో ఒకచిత్రం నిర్మిస్తున్నారు. 'జమీన్ ఆస్మాన్' అన్న ఈ హిందీ చిత్రంలో పెద్ద పెద్ద నటులు వుంటారట. అయితే వారందరూ ఉచితంగా నటిస్తామని హామీ ఇచ్చారని, ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహాయం లభిస్తుందని చెప్తున్నారు. ఈ చిత్రంలో సంజయ్‌గాంధీ నాలుగు సూత్రాల పథకాన్ని ప్రముఖంగా చిత్రిస్తారట.

### సర్దార్ పాపారాయుడు

దాసరి నారాయణరావు కథ, దర్శకత్వం వగైరాలు నిర్వహిస్తున్న సర్దార్ పాపారాయుడు షూటింగు ప్రారంభమైంది ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయం చేస్తున్నారు. శారద కూడా ద్విపాత్రాభినయమే: శ్రీదేవి ఇంకొక నాయిక. జయమాలిని, గుమ్మడి, అల్లు రామలింగయ్య తదితరులు తదితర నటీనటులు. చక్రవర్తి సంగీత దర్శకుడు:

### వంశవృక్ష

ఇంకొక కన్నడచిత్రం - వంశవృక్షను బాపు తెలుగులో తీస్తున్నారు. వంశవృక్ష ఒక కన్నడ నవల. దానిని గిరీష్‌కర్నాడ్, బి. వి. కారంత్‌లు చిత్రంగా తీసి, ఎన్నో అవార్డులు సంపాదించారు. బాపు ఇప్పుడు ఆ 'వంశవృక్ష'ను తెలుగు దేశంలో నాటబోతున్నారు. ★



'కొంటెమొగుడు - పెంకిపెళ్ళాం' లో చంద్రమోహన్, ప్రభ.

## రాజేష్‌ఖన్నాకు డింపుల్ గుడ్‌బై!

ఏడేళ్ళనాటి మాట. బొంబాయి చిత్రసీమలోకి ఒక అందాల బరిణె అప్పుడే అడుగుపెట్టాంది. ఆమె తొలి చిత్రమే ఇంకా తెరమీదకు రాలేదు. ఆమె అంగాంగంలో దాగిన అందచందాల దర్పణ భాగ్యం బొంబాయివాలకు కూడా కలుగలేదు. చిత్రసీమలో అప్పటికున్నది 'పేటికాంతర్గత రత్నం.'

ఆ రోజుల్లోనే ఆయన నవలేని ఒక

—కొరవ 10వ పేజీలో

కొత్తది నల్లది
శక్తిగలది సూపర్
అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.
అందరికన్న నేనే గొప్ప!




20% అధిక శక్తి
అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.
కొత్త నిప్పో సూపర్ బ్యాటరి
National
సాంకేతిక నైపుణ్యత, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

